# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 07-06-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-06-07 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-06-08 | 2024-06-09 | 2024-06-10 | 2024-06-11 | 2024-06-12 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 6.0 | 1.0 | 2.0 | 1.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.8 | 34.2 | 34.6 | 33.8 | 33.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.2 | 24.4 | 24.6 | 24.2 | 23.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 78 | 77 | 74 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 82 | 73 | 72 | 74 | 72 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 2 | 2 | 5 | 4 | 4 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 270 | 230 | 270 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 6 | 5 | 4 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లుల కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని భద్రపరిచి పక్వ దశలో ఉన్న పండ్ల కోతలు చేపట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టెబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెధజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సంను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నోవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| భూమి తయారీ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున లోతు దుక్కులు చేసేందుకు తగినంత తేమ ఉన్నట్లయితే రెండు మడకల రెక్క నాగలి□□పళ్ళ నాగలి ఉపయోగించి లోతు దుక్కులు చేసుకుని తదుపరి సబ్ సాయిలర్ తో ప్రతి 2 మీటర్లకు ఒక సాలు చేయడం వల్ల 45-60 సెం□లోతు వరకు భూమి లోపలి పోరా పెకిలించబడి వర్షాకాలంలో నీరు బాగా ఇంకి తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. |